విశ్వభారతి ఆంగ్లమాధ్యమ పాఠశాల - గుడివాడ

తరగతి : 10వ OBJECTIVE ASSIGNMENT విషయం : తెలుగు వ్యాకరణములు

**WORK SHEET - 3**

.......................................................................................................................................................

**I. ఈ క్రింది పరిచిత ప్రశ్నలకు అడిగిన విధంగా జవాబులు రాయండి.** **15×1 = 15**

1. సీత నవ్వుతూ మాట్లాడుతుంది. (ఇది ఏ రకమైన సంశ్లిష్ట వాక్యం)
2. గోపి పరీక్ష రాసి ఇంటికి వచ్చాడు. (ఇది ఏ రకమైన సంశ్లిష్ట వాక్యం)
3. త్వరగా వెళ్ళినా బస్సు దొరకలేదు. (ఇది ఏ రకమైన సంశ్లిష్ట వాక్యం)
4. శ్రీమంత్ చొక్కా మల్లెపువ్వులా తెల్లగా ఉంది. (ఇందలి అలంకారమేది)

   అ) అతిశయోక్తి ఆ) ఉపమ ఇ) రూపక
5. "మిమ్ముమాధవుడు రక్షించుగాక" - ఇందలి అలంకారమేది?

   అ) అర్థాంతరన్యాసం ఆ) యమకం ఇ) శ్లేష
6. హనుమంతుడు సముద్రమును దాటి లంకను చేరెను.
   మహాత్ములకు సాధ్యంకానిది లేదు కదా ! - ఇందలి అలంకారమేది?
   అ) లాటానుప్రాస ఆ) అర్థాంతరన్యాసం ఇ) వృత్త్యనుప్రాస
7. "కరోనా" - ఇందలి గణమేది?
   అ) త ఆ) స ఇ) య
8. "మౌక్తికం" - ఇందలి గణమేది?
   అ) ర ఆ) భ ఇ) జ
9. "వైరాగ్యం" - ఇందలి గణమేది?
   అ) స ఆ) మ ఇ) త

**క్రింది పదాలను ఉపయోగించి అర్థవంతమైన వాక్యాలు రాయండి.**

1) మచ్చెకంటి 2) కనువిప్పు 3) అగ్రతాంబూలం 4) శ్రీరామరక్ష

5) వన్నెచిన్నెలు 6) వినయం - విధేయత

**II. ఈ క్రింది పద్యాన్ని చదివి దాని క్రింద ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** **5×1= 5**

అనువుగాని చోట అధికులమనరాదు
కొంచెముండుటెల్ల కొదువ గాదు
కొండ అద్దముందు కొంచెమై యుండదా
విశ్వదాభిరామ వినురవేమ !

**ప్రశ్నలు :**

అ) ఎక్కడ అధికులమని అనకూడదు?

ఆ) కొండ అద్దములో ఎలా ఉంటుంది?

ఇ) పై పద్యాన్ని రాసిన కవి ఎవరు?

ఈ) కొండ అంటే అర్థం రాయండి.

ఉ) పై పద్యంలోని మకుటం ఏది?

**III. ఈ క్రింది వాక్యాలను చదవండి. ఆ వాక్యాలు ఏ కాండకు చెందినవో గుర్తించి ఆ కాండల పేర్లు రాయండి.** **5×1= 5**

1. హనుమంతుని తోకకు నిప్పంటించి లంకంతా కలియదిప్పమన్నాడు రావణుడు.
2. నేను జీవించి ఉన్నప్పుడే రాముడు రాజైతే ఎంత బాగుంటుంది.
3. ఒక్క రోజులో సీతా దేవిని తెచ్చి అప్పజెప్పేవాడిని.
4. శ్రీరాముడికి ఆదిత్య హృదయం ఉపదేశించాడు అగస్త్యుడు.
5. "మహాత్ములారా నన్ను ప్రార్థించడం తగదు. ఆజ్ఞాపించాలి".